***RELEASED FROM***

***CPI(M) State Office***

H.No. 27-28-12, Yamalavari Street,
Governor Pet, Vijayawada -2
PH 0866 - 2577202, Fax : 0866-2577203.

# వామపక్ష పార్టీలు

**ప్రచురణార్థం/ ప్రసారార్థం:**

**విజయవాడ,**

**తేది : 3 డిసెంబర్, 2020.**

## అక్రమ అరెస్టులకు ఖండన

3 వ్యవసాయ చట్టాలు, విద్యుత్ చట్ట సవరణ ఉపసంహరించాలని, గిట్టుబాటు ధరల చట్టం, రుణ విమోచన చట్టం కావాలని కోరుతూ ఢిల్లీలో గత వారం రోజులుగా రైతులు చేస్తున్న ఉద్యమానికి మద్దతుగా ఈ రోజు రాష్ట్రవ్యాపితంగా రైతు సంఘాల సమన్వయ కమిటీ, ఇతర సంఘాల ఆధ్వర్యంలో సంఘీభావ కార్యక్రమాలు జరిగాయి. రాష్ట్రంలో ఒంగోలు, విశాఖపట్నం, కర్నూలు, శ్రీకాకుళం, గుంటూరు, అనంతపురం, తదితర జిల్లాల్లో వామపక్షాలు, ప్రజాసంఘాలు మద్దతుగా ఆందోళనల్లో పాల్గొన్నాయి. దానిలో భాగంగా విజయవాడ బెంజ్ సర్కిల్ వద్ద జరిగిన రాస్తారోకో కార్యక్రమంలో వామపక్షాలు మద్దతుగా పాల్గొన్నాయి. ఈ సందర్భంగా పోలీసులు వివిధ పార్టీల రాష్ట్ర నాయకులు, ప్రజాసంఘాల నాయకులను అరెస్టు చేయడాన్ని వామపక్ష పార్టీలు తీవ్రంగా ఖండిస్తున్నాయి. అలాగే వివిధ ప్రాంతాల్లో నిన్న రాత్రి నుండే హౌస్ అరెస్టులు చేయడాన్ని వామపక్షాలు ఖండిస్తున్నాయి. రాష్ట్రవ్యాపితంగా సంఘీభావ కార్యక్రమాలను జయప్రదం చేసిన రైతు రంగానికి, ప్రజలకు వామపక్షాలు ధన్యవాదాలు తెలుపుతున్నాయి.

పంజాబ్, రాజస్థాన్ రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ చట్టాలను తిరస్కరిస్తూ రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానాలు చేశాయి. పొరుగు రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావు కూడా తమ రాష్ట్రంలో ఈ చట్టాలు అమలు చేయబోమని ప్రకటన చేశారు. మన రాష్ట్ర ప్రభుత్వం కూడా ఇదే విధంగా వ్యవసాయ చట్టాలను తిరస్కరిస్తూ అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టాలని వామపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. రైతులను, వ్యవసాయ రంగ పరిరక్షణకు శాంతియుతంగా ఆందోళన చేస్తున్న వారిని అరెస్టు చేయడం సరైంది కాదు. రాష్ట్ర ప్రభుత్వం అరెస్టులకు పూనుకోకుండా ఈ చట్టాలు ఉపంసహరించుకునేలా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని వామపక్షాలు కోరుతున్నాయి.

అరెస్టయిన వారిలో రాష్ట్ర రైతు సంఘాల సమన్వయ కమిటీ కన్వీనర్ వడ్డే శోభనాద్రీశ్వరరావు, వి.శ్రీనివాసరావు (సిపిఐ(యం) కేంద్ర కమిటీ సభ్యులు), సిహెచ్. బాబూరావు (సిపియం), నార్ల వెంకటేశ్వరరావు, ముప్పాళ్ల నర్సింహారావు (సిపిఐ), బి.ఎస్.అమర్‌నాథ్ (ఎస్‌యుసిఐ (సి)), పొలారి (సిపిఐ(యంఎల్) న్యూడెమోక్రసీ), ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు వై.కేశవరావు, యం.సూర్యనారాయణ, ఐద్వా రాష్ట్ర కార్యదర్శి డి.రమాదేవి, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు దడాల సుబ్బారావు, వి.వెంకటేశ్వర్లు, కె.ధనలక్ష్మి, సుబ్బరావమ్మ (సిఐటియు) పి.జమలయ్య (కౌలురైతు సంఘం), ఆంధ్ర మాల్యాద్రి (కెవిపియస్), యం.సూర్యారావు, జి.రామన్న (డివైఎఫ్ఐ), కె.ప్రసన్నకుమార్ (ఎస్ఎఫ్ఐ), అనిల్ (ప్రజానాట్యమండలి)తో పాటు మొత్తం 58 మందిని అరెస్టు చేసి పెనమలూరు పోలీస్ స్టేషన్‌కు తరలించారు. నిన్న రాత్రి నుండే పోలీసులు వామపక్ష పార్టీల నాయకులు రావుల వెంకయ్య, ఆర్.రవీంద్రనాథ్ (సిపిఐ), వి.ఉమామహేశ్వరరావు (సిపియం), ఎ.వి.నాగేశ్వరరావు, కె.ఉమామహేశ్వరరావు (సిఐటియు), ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు, ఎఐటియుసి నగర ప్రధాన కార్యదర్శి టి.తాతయ్య, రైతు నాయకులు వాసుదేవరావు, యల్లమందారావు తదితరులతోపాటు విజయవాడ, మచిలీపట్నం, హనుమాన్ జంక్షన్, గన్నవరం లతోపాటు తదితర జిల్లాల్లో హౌస్ అరెస్టులు జరిగాయి.

| | | |
|---|---|---|
| Ramakrishna<br>**(కె.రామకృష్ణ)**<br>సిపిఐ | **(పెనుమల్లి మధు)**<br>సిపిఐ(యం) | సం/-<br>**(వై.సాంబశివరావు)**<br>సిపిఐ(యంఎల్) న్యూడెమోక్రసీ |
| J. Kishore Babu<br>**(జాస్తి కిషోర్‌బాబు)**<br>సిపిఐ(యంఎల్) | **(కాటం నాగభూషణం)**<br>యంసిపిఐ(యు) | సం/-<br>**(బి.బంగార్‌రావ్)**<br>సిపిఐ(యంఎల్) లిబరేషన్ |

| | | | |
|---|---|---|---|
| Ch. Venkateswarlu<br>**(చిట్టిపాటి వెంకటేశ్వర్లు)**<br>సిపిఐ(యంఎల్) న్యూడెమోక్రసీ | **(బి.ఎస్. అమర్‌నాథ్)**<br>యస్‌యుసిఐ(సి) | **(పి.వి.సుందరరామరాజు)**<br>ఫార్వర్డ్‌బ్లాక్ | **(జానకి రాములు)**<br>రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ |